www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 28 జనవరి 2023
5
కోనసీమ



మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి


కళాశాల్లో సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కాట్రేనికోన

మాదక ద్రవ్యాలకు నియంత్రణకు యువత కృషి చేయాలని ముమ్మిడివరం ఎక్సైజ్ ఎస్ఐ సిహెచ్.రాజేష్, కాట్రేనికోన ఎస్ఐ టి.శ్రీనివాస్ అన్నారు. చెయ్యేరులో శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగము -అనర్ధములు వాటి నిషేధం అనే అంశముపై అవగాహనా సదస్సును కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ డివిఎస్ఎస్.వర్మ శుక్రవారం ప్రాంభించారు. కార్యక్రమం లో కళాశాల పాలకవర్గ సభ్యులు రమేష్ రాజు, సందీప్, ప్రిన్సిపల్ డాక్టర్ బి.రత్నరాజు,కళాశాల ఎన్ఎస్ఎస్ కోర్డినేటర్ ఎం.వెంకటేశ్వరరావు వివిధ విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

కొబ్బరి పరిశ్రమలను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపన కు ప్రోత్సాహకాలు అందించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం జిల్లా పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం అమలాపురం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లాలో పారిశ్రామిక యూనిట్లకు సింగిల్ డెస్క్ విధానం ద్వారా ఇచ్చే ఆమోదాలు, పారిశ్రామిక అభివృది, జగనన్న బడుగు వికాసం విధానం ద్వారా పారిశ్రామిక యూనిట్లకు వివిధ రకాల ప్రోత్సాహకాల మంజూరు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా లైన్ డిపార్ట్మెంట్ల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో కొబ్బరి పండించే ప్రాంతాలలో కోనసీమ ఒకటని కానీ ఇక్కడ మిగతా ప్రాంతాల మాదిరిగా కొబ్బరి ఉప ఉత్పత్తుల పరిశ్రమలు లేవని , ఇక్కడ కొబ్బరి ఆధారిత ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించాలని, కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ లో గల కోకోనట్ డెవలప్మెంట్ బోర్డు అధికారులను జిల్లాకు ఆహ్వానించి కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో వివిధ కొబ్బరి ఆధారిత పరిశ్రమలు స్థాపించేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఫిబ్రవరి చివరి నాటికి జిల్లా స్థాయి పారిశ్రామిక ప్రోత్సాహక మీట్ నిర్వహించి కనీసం 20 మంది పెట్టుబడిదారులను గుర్తించి స్కూల్స్, మాల్స్ మొదలగునవి నిర్మించేలా ప్రోత్సహించాలని కోరారు. జిల్లాలో వివిధ పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసేటప్పుడు పర్యావరణానికి నష్టం కలిగించని పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ సమావేశంలో పరిశీలన ధవీకరణ కమిటీ ధ్రువీకరించిన మైక్రో చిన్న మధ్య తరహా పరిశ్రమలకు పెట్టుబడి రాయితీ, వడ్డీ రాయితీ, విద్యుత్ టారిఫ్ రీయింబర్స్మెంట్, స్టాంప్ డ్యూటీ రీయింబర్స్మెంట్ అమ్మకపు పన్ను రీయింబర్స్మెంట్ కింద 33 క్లైమ్స్‌కి సుమారు 3.2 కోట్లకు జిల్లా పారిశ్రామిక ఎగుమతుల కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశంలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఆఫీసర్ టి. మురళి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎవి.మురళి కష్ణ, జెడి ఫిషరీస్ షేక్ జాన్ లాల్ మొహమ్మద్, డిస్ట్రిక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ మల్లికార్జునరావు, డిటిఐ ప్రతాప్ రావు, డిస్ట్రిక్ట్ పంచాయతీ ఆఫీసర్ కృష్ణకుమారి, ఎపిపిసిబి అసిస్టెంట్ ఇంజినీర్ జి.కరుణ రేఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, పాల్గొన్న అధికారులు

రహదారి నిబంధనలు తప్పనిసరి

ప్రజాశక్తి-రావులపాలెం

రోడ్డు భద్రత అందరి బాధ్యతని మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రావులపాలెం ఆర్‌టిసి డిపోలో శుక్రవారం రోడ్డు భద్రతా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రజా రవాణా సంస్థ 27వ తేదీ నుంచి ఫిబ్రవరి రెండో తేదీ వరకు నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా వారోత్సవాలు లో భాగంగా రావులపాలెం డిపో నందు ప్రారంభోత్సవ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ వి.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సంస్థలో అత్యంత కీలక మైన వత్తి డ్రైవింగ్ అని, మనం ప్రతి నిత్యం విపరీతమైన వత్తిడి తో డ్యూటీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రమాదాలు రేటు చాలా తక్కువగా ఉందన్నారు. మంచి అల వాట్లుతో వత్తిడి తగ్గించు కుని డ్యూటీ చేయాలని, అందుకు ప్రతి ఒక్కరు యోగా, ధ్యానం చేయాలన్నారు. దేశం లో జరిగే ప్రమాదాలు 60శాతం హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించని కారణంగా జరుగుచున్నట్లు తెలిపారు. డిపో మేనేజర్ కెడిఎమ్ఎస్.కుమార్ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ మంచి ఆహారపు అలవాట్లు కలిగి, ఏకాగ్రతతో ఇక నుండి 'మా డిపో జీరో యాక్సిడెంట్ అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమం లో గ్యారేజ్ ఎమ్ఎఫ్. నాగ లక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ అచ్యుతాంబ, డ్రైవర్లు, సెక్యూరిటీ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది, వివిధ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోటార్‌వెహికల్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు

భీమేశ్వరస్వామి కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ భీమేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు ఫిబ్రవరి 1 నుంచి 7వ తేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ఇఒ పి.తారకేశ్వరరావు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణోత్సానికి ముఖ్య అతిథిగా మంత్రి వేణు పాల్గొంటారని అన్నార. ఫిబ్రవరి ఒకటో తేదీ రాత్రి 10 గంటలకు స్వామి వారి కళ్యాణం, వేద పండితులు ఆధ్వర్యంలో జరుగుతు ఒదన్నారు. అదే విధంగా స్వామి వారికి సుమారు రూ.కోటి తో నూతన రథం నిర్మించామని కళ్యాణ మూర్తులను నూతన రథం లో ఉంచి రథోత్సవం నిర్వహిస్తామన్నారు. కార్య క్రమం లో అర్చకులు మద్దిరాల రఘు నందన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఇఒ తారకేశ్వరరావు

వాడివేడిగా మున్సిపల్ సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం పురపాలక సంఘ సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ రెడ్డి నాగేంద్రమణి సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం వాడీవేడిగా జరిగింది. ఈ సందర్భంగా అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాలకు అమలాపురం పురపాలక సంఘం నిధుల నుంచి కొంత విడుదల చేసేందుకు అజెండాలో అంశాన్ని పొందుపరిచారు. ఈ అంశంపై జనసేన పార్టీ కౌన్సిలర్ తిక్క సత్యలక్ష్మి మాట్లాడుతూ ఇప్పటికే మున్సిపాలిటీలో నిధులు కోరత ఉందని అలాంటప్పుడు మన నియోజకవర్గ పరిధిలో లేని ఆలయంలో జరిగే కల్యాణ మహోత్సవానికి మున్సిపాలిటీ నిధులు ఎలా కేటాయిస్తారని ఆమె అన్నారు. దీనిపై స్పందించిన వైసిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు, పాలకపక్ష కౌన్సిలర్ సంసాని బుల్లి నాని మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోనసీమ జిల్లాలోని ప్రతి పంచాయతీ నుంచి, పురపాలక సంఘం నుంచి గత కొన్నిళ్లుగా స్వామివారి కల్యాణానికి నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. కౌన్సిలర్ సత్యలక్ష్మి నిధులు కేటాయింపు పై ఏమైనా జిఒ ఉందా అది తనకు ఇవ్వాలని అధికారులను కోరింది. దీంతో వైసిపి కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర మండిపడ్డారు. దీంతో జనసేన, వైసిపి కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. మట్టపర్తి నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రసిద్ధమైన దేవాలయాల్లో అంతర్వేది దేవాలయం ఒకటని, నిధులు కేటాయించడం ఆనవాయితీగా వస్తోందని, అధికారులు అజెండాలో సరిగ్గా రాయకపోవటం వల్లే సభ్యులకు అనుమానాలు వచ్చాయని అన్నారు. అనంతరం సమావేశంలో ప్రవేశపెట్టిన పలు తీర్మానాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, కమిషనర్ నాయుడు వైస్ ఛైర్మన్ వెంకటేష్ కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఛైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జగన్నాయకులు పాలెం సర్పంచ్ రామకృష్ణ

120 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

జగన్నా యకులు పాలెంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నాగ సాయి ప్రైమరీ ఐకేర్ సెంటర్ అమలా పురం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని జగన్నాయ కులపాలెం గ్రామ సర్పంచ్ అని శెట్టి రామకృష్ణ ప్రారంభించారు. కంటి వైద్యులు చరిష్మా రోగులను పరీక్షించి, 40 మందికి ఉచిత కళ్లజోళ్లు పంపిణీ చేశారు. 12 మందిని ఆపరేషన్లు అవరమని గుర్తించారు.కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ సాదే రాజేష్ కుమార్, వైసిపి నాయకులు అనిశెట్టి శ్రీను గల్లా రంగారావు, అని శెట్టి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీటి కుళాయిలు

ప్రజాశక్తి-కొత్తపేట

ఇంటింటికీ స్వచ్ఛమైన మంచినీరు అందించాలని ఉద్దేశంతో ఇంటింటికి కుళాలు ఏర్పాటు కు శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వ విప్, ఎమ్ఎల్ఎ జగ్గిరెడ్డి అన్నారు. శుక్రవారం పలు అభివద్ధి కార్యక్రమాల్లో భాగంగాకొత్తపేట గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా రూ.3 కోట్ల 10 లక్షలతో చేపట్టనున్న ఇంటింటికీ కుళాయి పనులకు స్థానిక పాత బస్టాండ్ సెంటర్ ఎమ్ఎల్ఎ శంకుస్థాపన చేశారు. అనంతరం చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం, కొత్తపేట నందు రూ.23 లక్షలతో చేపట్టనున్న చేప పిల్లల పెంపకం ట్యాంక్ నిర్మాణం తదితర పనులకు ఎమ్ఎల్ఎ చిర్ల శంకుస్థాఫన చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మార్గన గంగాధర్ రావు, జెడ్‌పిటిసి సభ్యులు గూడపాటి రమా దేవి ప్రవీణ్ కుమార్, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ముత్యాల వీర భద్ర రావు, సర్పంచ్ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఛైర్‌పర్సన్‌కు ఆహ్వానం అందజేస్తున్న దృశ్యం

29న యుటిఎఫ్ నూతన కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న సూర్య కన్వెన్షన్ హాల్లో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) నూతన కౌన్సిల్ సమావేశం ఆదివారం నిర్వహిస్తారని యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి తాడి శ్రీనివాస్ అన్నారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ చింతా అనురాధ, ఎమ్ఎల్‌సిలు తోట త్రిమూర్తులు, ఐ.వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ, ఎమ్ఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, ఎంపిపి ఉండమట్ల శ్రీనివాసు తదితరులు పాల్గొంటారన్నారు. మండపేట, పట్టణ మండల యుటిఎఫ్ కార్యవర్గ సభ్యులు ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాలకు వెళ్లి కౌన్సిల్ సమావేశానికి ఆహ్వానం పలుకుతున్నారు.

కార్టూ'నిజం'



అవార్డు గ్రహీతలకు అభినందనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

విధి నిర్వహణలో చేసిన సేవలకు గుర్తింపుగా వివిధ శాఖల అధికారులకు ఈ నెల 26న జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంపీ చింతా అనురాధ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పురస్కార గ్రహీతలను పలువురు అభినందించారు.

కొత్తపేట జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్లా, ఎంపీ చింతా అనురాధ చేతుల మీదుగా ఉత్తమ అధికారి గా ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని కొత్తపేట ఆర్‌డిఒ ఎమ్.ముక్కంటి అందుకున్నారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. **మండపేట** ఉత్తమ సేవలు అందించినందుకుగాను మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు జిల్లా ఉత్తమ ఎంపిడిఒగా వరుసగా మూడోసారి అవార్డు దక్కించుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలాపురంలో ఎంపీ చింతా అనురాధ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డు గ్రహీత రాజుకు ఎంపిపి ఉండమట్ల వాసు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ, మండల పరిషత్ సిబ్బంది అభినందనలు తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సూపరిటెండెంట్‌గా పనిచేస్తున్న సిహెచ్. సూర్య గాయత్రి పద్మ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంపీ అనూరాధ లు చేతుల మీదుగా జిల్లా ఉత్తమ పురస్కారం అందుకున్నారు. సీనియర్ అసిస్టెంట్ బుడమల అబ్బాయి రెడ్డి, డేటా ప్రాసెసింగ్ ఆపరేటర్ గంటి ఆంజనేయులు, ఏడిద సీతానగరం విఆర్ఒ పందిరి విజయరాజులు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. వీరిని తహసీల్దార్ తంగేళ్ల రాజేశ్వరరావు అభినందించారు. **ఆలమూరు** మండలంలోని విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, అమలాపురం ఎంపీ చింతా అనురాధల చేతుల మీదుగా ఆలమూరు ఎంపిడిఒ కె.జాన్ లింకన్‌కు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. **ఆలమూరు** ట్రాన్స్ కో ఇన్‌చార్జ్ ఎఇ వై.లక్ష్మికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఎపిఇపిడిసిఎల్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం డివిజన్ లో ఆలమూరు సెక్షన్ ను ప్రథమ స్థానంలో నిలపడంలో కృషి చేసిన ఇంచార్జ్ ఎఇ లక్ష్మికి రాజమహేంద్రవరంలో జరిగిన గణతంత్ర వేడుకలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎపిఇపిడిసిఎల్ కంపెనీ సూపరింటెండెంట్ ఇంజినీర్ టివిఎస్ఎన్.మూర్తి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. ఆమెను పలువురు అధికారులు, నాయకులు, రైస్ మిల్లర్స్ యజమానులు అభినందించారు. మండలంలోని గుమ్మిలేరు ఉత్తమ సేవా పురస్కారాలు పొందిన గుమ్మిలేరు పంచాయతీ సెక్రటరీ బి.సుబ్బారావు, సచివాలయ సెక్రటరీ కె.పద్మావతి, విఏఏ పథ్వీరాజ్ లకు శుక్రవారం గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.


పురస్కారంఅందుకుంటున్న కొత్తపేటఆర్‌డిఒముక్కంటి


ఎంపిడిఒ రాజు,మండపేట


సూపరింటెండెంట్ గాయత్రి


ఎంపిడిఒ,జాన్‌లింకన్,ఆలమూరు


ఇన్‌చార్జ్ విద్యుత్‌శాఖ ఎఇ లక్ష్మి


అవార్డు గ్రహీతలను సత్కరిస్తున్న గుమ్మిలేరు సర్పంచ్


కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

యువగళం విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-అయినవిల్లి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని మండల పార్టీ అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన ముక్తేశ్వరం సెంటర్ నుంచి అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయం వరకూ పాద యాత్ర చేసి సంఘీభావం తెలిపారు. ముం దుగా సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని విఘ్నేశ్వరస్వామి ఆలయానికి చేరుకొని కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్‌సి ఛైర్మన్ మద్దాల సుబ్రహ్మణ్యశ్వరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుడుపూడి దుర్గారావు, విభిన్న ప్రతిబావంతుల కార్యదర్శి కళ్లేపల్లి వెంకట సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న నటి జమున(ఫైల్ ఫొటో)

రామచంద్రపురంతో జమునకు అనుబంధం

ప్రజాశక్తి -రామచంద్రపురం

మరణించిన ప్రముఖ సినీ నటి జమునకు ద్రాక్షారామతో విడదీయరాని అనుబంధం ఉంది. ఆమె ద్రాక్షారామ నాటక కళ పరిషత్‌కు గౌరవాధ్యక్షురాలిగా కొనసాగారు. రాష్ట్ర రంగస్థల వృత్తి కళాకారుల సమాఖ్య అధ్యక్షురాలిగా ఉన్నారు. 1979లో రంగస్థల వత్తి కళాకారుల సమాఖ్యకు ద్రాక్షారామ శాఖ ఏర్పాటు చేసిన తరువాత అధ్యక్షునిగా నాగిరెడ్డి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా అప్పలాచార్య, రాష్ట్ర అధ్యక్షురాలు జమునతో కలసి పలు కార్యక్రమాలు నిర్వహించారు. ద్రాక్షారామలో వీరవల్లి వెంకట రత్నం సుమారు 1000 గజాల స్థలాన్ని సమాఖ్య కార్యకలాపా కోసం దానం చేశారు. 1989లో రాజమండ్రి ఎంపీగా పోటీ చేసిన సమయంలో ఇక్కడి వారి సహాయసహకారాలు అందుకున్నారు. ఆమె మతికి ద్రాక్షారామ నాటక పరిషత్ అధ్యక్షుడు నాగిరెడ్డి సతీష్ రావు, కార్యదర్శి సరోజ, కార్యవర్గ సభ్యులు కొండ మాస్టారు, వేమావరపు రాంబాబు సంతాపం తెలిపారు.

సినీ నటి జమున మృతికి సంతాపం

అమలాపురం సినీ నటి జమున మృతికి సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజానాట్య మండలి వ్యవస్థాపకులు గరికిపాటి రాజారావు ద్వారా జమున కళా ప్రస్థానం ప్రారంభమై నాటక, సినీ రంగాలలో గొప్ప నటిగా రాణించడంతో పాటు పార్లమెంటు సభ్యురాలిగా సేవలనందించారని అన్నారు. ఆమె మరణం కళా, సినీ రంగానికి తీరని లోటున్నారు. జమున కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి చేరాలి



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ముమ్మిడివరం ఎమ్ఎల్ఎ సతీష్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

విద్యార్థులు క్రమశిక్షణతో, నిబద్ధత చదివి ఉన్నత స్థాయికి చేరాలని ముమ్మిడివరం ఎమ్ఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ముమ్మిడివరం పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్లో టెన్త్ విద్యార్థులకు జగనన్న విద్యా భారతి స్టడీమెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగనన్న విద్యాభారతి స్టడీమెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, మండల పరిషత్ అధ్యక్షులు కోలా గంగా భవాని బాబ్జి, పెన్మత్స చిట్టిరాజు, పెయ్యాల చిట్టిబాబు, కాశీ ముని కుమారి, జగత బాబ్జి, బొంతు బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** మండల పరిధిలో ఉన్న జెడ్‌పి హై స్కూల్లో టెన్త్ విద్యార్థులకు జగనన్న విద్య భారతి స్టడీ మెటీరియల్‌ను జెడ్‌పిటిసి సభ్యులు నేల కిషోర్ కుమార్ చేతులు మీదగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతోను, నిబద్ధతతోను చదివి ఉన్నత స్థాయికి చేరాలన్నారు.కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ నల్లనరసింహమూర్తి సర్పంచులు గంటి వెంకట సుధాకర్, వంకా ఏడుకొండలు, చొల్లంగి శ్రీలక్ష్మి వెంకటేశ్వరరావు ఎంపీడీవో కామేశ్వరరావు ఎంపిటిసి ధనుంజయ వైయస్సార్సీపి నాయకులు, హై స్కూల్ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** టి.కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జెడ్‌పి హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు జగనన్న విద్యా భారతి స్టడీమెటీరియల్‌ను ఎంపిడిఒ ఎ.లక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో ఎం పి పి మోర్త రాణి మిరియం జ్యోతి సమక్షంలో జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు చేతులు మీదగా విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వై సి పి మండల అధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతి రాజు, నల్లా సుదర్శనరావు, మద్దింశెట్టి రాజబాబు, మెండా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **మామిడికుదురు** జగనన్న విద్యాభారతి స్టడీ మెటీరియల్‌ను టెన్త్ విద్యార్థులు సర్పెంచ్ కొనుకు ప్రేమ జ్యోతి పాశర్లపూడి హైస్కూల్ లో శుక్రవారం అందజేశారు. హెచ్‌ఎమ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమము లో మాజీ సర్పంచ్ కొనుకు నాగరాజు తదితరులు పాలుగున్నారు.



టి.కొత్తపల్లి జెడ్‌పి స్కూల్లో స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

ఘనంగా ఎలక్ట్రీషియన్ డే

ప్రజాశక్తి-కాట్రేనికోన

విద్యుత్ బల్బు అవిష్కర్త థామస్ అల్వా ఎడిసన్ బల్బ్ ను కనుగొన్న రోజును పురస్కరించుకుని ఎలక్ట్రీషియన్ డేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాట్రేనికోన మార్కెట్ ఏరియాలోని భాగిర్తమ్మ గుడి ఆవరణలో శ్రీ నవ చైతన్య ప్రైవేట్ ఎలక్ట్రికల్, వైండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిసన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సంసాని కోటేశ్వరావు, ఉపాధ్యక్షులు కర్రి శ్రీనివాస వర్మ, సెక్రటరీ కాగిత సత్తిబాబు, జాయింట్ సెక్రటరీ దొమ్మేటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించాలి

ప్రజాశక్తి-మామిడికుదురు

సబ్సిడీ రుణాలతో పాటు సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలంటూ నవదుర్గ ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు శుక్రవారం మోటారు బైక్ ర్యాలీ నిర్వహించారు. మామిడికుదురు, రాజోలు, పి.గన్నవరం మండలాలకు చెందిన ప్రతినిధులు, తహశీల్దార్ కార్యాలయం నుంచి తాటిపాక సంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. పెళ్లి కానుక, గతంలో మాదిరిగా ప్రసుతి సాయం, గత 3 ఎళ్ల నుంచి ఆర్థిక ఇబంధులలో ఉన్న తమకుఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వారు ప్రభుత్వాని కోరారు. ఈ ర్యాలీలో అధ్యక్షుడు మెడబల రామారావు, తదితరులు పాలుగున్నారు.



భోజనాలను వడ్డిస్తున్న ఆర్‌డిఒ సీతారామారావు

వికలాంగుల సేవ సామాజిక బాధ్యత

ప్రజాశక్తి - పెద్దాపురం

వికలాంగులకు సేవలందించడం సామాజిక బాధ్యతగా గుర్తించాలని ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. మండలంలోని పులిమేరులో శాంతి వర్ధన వికలాంగుల పాఠశాలలో తన తండ్రి తిరుపతయ్య వర్ధంతి సందర్భంగా ఆర్‌డిఒ భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న వికలాంగులకు విశేష సేవలందిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు, ప్రిన్సిపల్ ఆర్.సత్య, ఎ.వేణు, బాబి, అప్పలరాజు, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే వేగవంతానికి ఆదేశం

ప్రజాశక్తి-కాజులూరు

జగనన్న శాశ్వత భూ హక్కు రక్ష పథకంలో భాగంగా నిర్వహిస్తున్న రీ సర్వేను వేగవంతం చేయాలని కాకినాడ ఆర్‌డిఒ బి.వి.రమణ కోరారు. శుక్రవారం జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష సర్వే సంబంధించి పల్లిపాలెంలో జరుగుతున్న రీసర్వే తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ రమణ మాట్లాడుతూ మండలంలో 19 రెవెన్యూ గ్రామాల్లో రీసర్వే జరుగుతున్నందున సదరు సర్వే వేగవంతం చేయాలని దీనికి సంబంధించి భూములు కచ్చితంగా విలువ రికార్డులు పారదర్శకంగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కాకినాడ రెవిన్యూ డివిజన్‌లో 121 గ్రామాల్లో రీ సర్వే పూర్తయిన గ్రామాలలో భూ హక్కు పత్రాల పంపిణీ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రెవెన్యూ డివిజన్లో ఇప్పటివరకు 55 వేల 890 భూ హక్కు పత్రాల పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ పర్యటనలో ఆయన వెంట తహశీల్దారు సాయి సత్యనారాయణ, ఆర్‌ఐ వేశ్వరరావు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

తమ కుటుంబాలకు చెందిన పెద్దల వల్ల తమకు ప్రాణహాని ఉందని శుక్రవారం ఒక ప్రేమ జంట కాకినాడ రూరల్ మండలం సర్పవరం పోలీసులను ఆశ్రయించింది. రూరల్ మండలం సర్పవరం గ్రామానికి చెందిన భవాని శంకర్, రామేశ్వరానికి చెందిన అంబికా దేవి కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇరు కుటుంబాలకు చెందిన పెద్దలు అంగీకరించకపోవడంతో వారు అన్నవరంలో పెళ్లి చేసుకున్నారు. దీంతో అమ్మాయి తల్లిదండ్రుల నుంచి ఇద్దరికి ప్రాణహాని ఉందని శుక్రవారం భవాని శంకర్ అంబికా దేవిలు పోలీసులను ఆశ్రయించారు. ఈ విషయంపై ఇద్దరి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ చేస్తామని సర్పవరం పోలీసులు తెలిపారు.

లంపీ స్కిన్ నివారణకు జైన్ల సంఘం సాయం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

లంపీస్కిన్ వ్యాధి బారిన పడిన పశువుల రక్షణకు జైన్ల సంఘం (మార్వాడీలు) ముందుకు వచ్చింది. వ్యాధిని అదుపు చేసేందుకు వైద్యంకోసం అవసరమయ్యే మందుల కొనుగోలు కోసం కాకినాడ లోని జైన్ సంఘ ప్రతినిధులు రూ.20 వేల విలువైన మందులను సమకూర్చారు. ఆ మందులను కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావుకు గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎడిసి నాగ నరసింహారావ మాట్లాడుతూ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో లంపీ స్కిన్ వ్యాధి బారిన పడి పశువులు అల్లాడుతున్నాయని, కొన్ని మరణించాయని చెప్పారు. జైన్ సంఘాల ప్రతినిధులు ముందుకు వచ్చి మందులు అందజేయడం ప్రశంశనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, ఎంహెచ్‌ఒ డాక్టర్ పద్మీచరణ్, జైన్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎడిసన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-పెద్దాపురం



పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

పెద్దాపురం ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక యానిసవు సూర్యారావు భవనంలో ఎలక్ట్రీషియన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను సంఘ అధ్యక్షులు తాడిశెట్టి గంగ ఆవిష్కరించారు. కేకు కట్ చేసిన అనంతరం సంఘం గౌరవాధ్యక్షుడు చింతల సత్యనారాయణ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభలో సత్యనారాయణ మాట్లాడుతూ థామస్ ఆల్వా ఎడిసన్ విద్యుత్ బల్బులతో పాటు 108 ఆవిష్కరణలు చేశారన్నారు. ఆధునిక సమాజ వికాసంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును నిలిపి వేయడం వల్ల భవన నిర్మాణ రంగంలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న వేలాదిమంది కార్మికులు సంక్షేమ ఫలాలను కోల్పోతున్నారన్నారు. సంక్షేమ బోర్డు పునరుద్ధరణకు కార్మికులందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. సభానంతరం సూర్యారావు భవనం నుండి మున్సిపల్ సెంటర్ వరకు కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్‌డిఒ జె.సీతారామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు గడిగట్ల సత్తిబాబు, డి.క్రాంతికుమార్, బుడతా సుధాకర్, నాలం శ్రీనివాస్, ఘంటసాల గణేష్, లంక చంటి, పోతాబత్తుల చినబాబు, భూసారి శ్రీను, కామాడి శ్రీను, బైలపూడి రాంబాబు, కందిరెల్ల దుర్గాప్రసాద్, షేక్ బాషా, జోకా సూర్యనారాయణ, ఉప్పు మహేశ్వరరావు, వడగాబత్తుల లింగేశ్వరరావు, గుత్తుల శ్రీను పాల్గొన్నారు.

'లంపీ స్కిన్'పై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గండేపల్లి



సమావేశంలో మాట్లాడుతున్న జెడి

పశువులకు సంక్రమిస్తున్న లంపీ స్కిన్ వ్యాధిపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ సూర్య ప్రకాశరావు తెలిపారు. గండేపల్లిలో వెటర్నరీ హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పశువులకు లంపీ స్కిన్ డిసీస్ అనే వ్యాధి దేశవ్యాప్తంగా సోకిందని, ఈ వైరస్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో 76,000 పశువులకు 64 వేల ఐదు వందల పశువులకు వ్యాక్సిన్ వేసినట్లు చెప్పారు. ఈ వైరస్ సోకిన వాటిలో 1720 పశువులను గుర్తించినట్లు తెలిపారు. ఈ వైరస్ సోకిన పశువుల గురించి రైతులు పశువైద్య సిబ్బందికి వెంటనే సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఇప్పటికే జిల్లాలో 19 లేగదూడలు, నాలుగు పెద్ద పశువులు మృతి చెందాయని చెప్పారు. ఈ పశువుల విషయంలో వెటర్నరీ సిబ్బంది అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అసిస్టెంట్ డైరెక్టర్ సత్యనారాయణ, డైరెక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ సోనీ, డాక్టర్ సుప్రియ, డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా గృహనిర్మాణాలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమంగా ఉన్న గృహనిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేకాధికారులు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ ఆదేశించారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో జరుగుతున్న గృహనిర్మాణాలపై గృహనిర్మాణ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, కాంట్రాక్టర్లతో ఎడిసి సిహెచ్.నాగనరసింహరావుతో కలిసి సమీక్షించారు. డివిజన్ల వారీగా గృహనిర్మాణ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది అగ్రిమెంట్లు ఇచ్చారు.. ఎన్ని ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి.. సాంకేతిక పరమైన ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా.. వంటి అంశాలపై ఆయన డివిజన్ల వారీగా సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్లతోపాటు టిడ్కోలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కూడా మరింత వేగవంతం చేయాలన్నారు. గృహనిర్మాణ లబ్ధిదారులుగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.35 వేల బ్యాంకు లింకేజీపై బ్యాంకుల నుంచి అందే సహకారం, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని కూడా ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. లక్ష్యాలను నిర్ధేశించుకుని ఎట్టిపరిస్థితుల్లోను వాటిని అధిగమించి వేగవంగా ఇళ్ళ నిర్మాణాలు జరిగేలా చూడాలన్నారు. అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు మాట్లాడుతూ అగ్రిమెంట్ ఇచ్చిన లబ్ధిదారుల ఇళ్ళను మరింత వేగవంతం చేయడంతోపాటు రెండవ దశ నిర్మాణాలపై దృష్టి పెట్టాలన్నారు. గృహనిర్మాణాలకు ప్రస్తుత వాతావరణం అనుకూలంగా న్నందున ఇళ్ళ నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, గృహనిర్మాణశాఖ డిఇ గుప్తా, మానే కృష్ణమోహన్, పలువురు ప్రత్యేక అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి స్పందనకు 25 అర్జీలు


ప్రజాశక్తి-కాకినాడ

ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీలను నాణ్యతతో సకాలంలో పరిష్కరించే విధంగా వివిధ శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా పరిషత్ సిఇఒ ఎన్.వి.వి.సత్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించారు. సిఇఒ సత్యనారాయణ, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి డివిఎస్ సునీత, కెఎస్‌ఇజెడ్ ఎస్‌డిసి కె.మనోరమ తదితరులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 25 అర్జీలు అందగా వాటి పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు పంపించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, భూమి సమస్యలు, సంక్షేమ పథకాల, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, గహం, పింఛన్ మంజూరు వంటి అంశాలపై అర్జీలు అందాయి. ప్రతి నెలాఖరు శుక్రవారం జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టి ప్రజల సమస్యల పరిష్కార నిమిత్తం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని ఎస్‌సి, ఎస్‌టి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్‌పి సిఇఒ ఎన్.వి.వి.సత్యనారాయణ తెలిపారు. ఈ ప్రత్యేక స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, గడువులోపు పరిష్కరించాలని సూచించారు.

బ్యాంకులు రుణాలిచ్చి సహకరించాలి

ప్రజాశక్తి-కోటనందూరు

ప్రజలకు బ్యాంకులో రుణాలు ఇచ్చే సహకరించాలని ఎంపిపి ఎల్.శ్రీనివాస్ బ్యాంకు సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో పిఎంఇజిపి పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ రూపంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చిన్న, కుటీర పరిశ్రమలకు, స్వయం ఉపాధి, కల్పించి మేలు చేయాలనే ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు చేరువు చేయడంలో మండలంలో ఉన్న వివిధ బ్యాంకులు నిబంధనలను సాకుగా చూపి రుణాలు ఇవ్వడం లేదన్నారు. బ్యాంకు సిబ్బంది తన పనితీరును మార్చుకుని ప్రజలకు సేవ చేసే విధంగా ఉండాలని కోరారు. 2022 ఏడాదిలో పిఎంఇజిపి పథకం ద్వారా 17 గ్రామ పంచాయతీల్లోనూ ఏ ఒక్కరికి రుణాలు ఇచ్చిన దాఖలాలు లేవని, బ్యాంకు సిబ్బందిని నిలదీశారు. బ్యాంకు సిబ్బందికి ఆయా శాఖ అధికారులు సమన్వయ లోపం వల్ల ప్రజల తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో లంక ప్రసాద్, గర్సింగ్ దొరబాబు, ఎంపిడిఒ ఎస్ఎస్.శర్మ, ఎపిఎం సూర్యకుమారి, పిబి.శ్రీనివాస్, వివి.పద్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ చంటిబాబు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-గండేపల్లి

ప్రజా సమస్యల పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గండేపల్లిలో ఎంపిపి చలగళ్ల దొరబాబు ఆధ్వర్యంలో ఆయన ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రజాసమస్యలు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామంలో డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడం వల్ల ఎక్కడ నీరు అక్కడ నిల్ల ఉండడం వలన అనేక రోగాలు బారిన పడుతున్నామని, ఎన్నిసార్లు చెప్పినా అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవటం లేదని చెప్పారు. పలు సమస్యలను ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందించి సంబంధిత అధికారులను పిలిచి వెంటనే డ్రైనేజీ వ్యవస్థ సక్రంగా ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుల చిట్టిబాబు, కేతిన బాబి, జాస్తి వసంత్, ఒబిన్ని వీరబాబు, తాళ్లూరి మధు కుమార్, పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు



ఎరువుల దుకాణంలో తనిఖీలుచేస్తున్న సిబ్బంది

ఆరు మెట్రిక్ టన్నుల ఎరువుల సీజ్

ప్రజాశక్తి-అమలాపురం

విజిలెన్స్ అధికారులు, వ్యవసాయ శాఖ, లీగల్ మెట్రాలజి అధికారులతో కలిసి రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలోని వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ దుకాణాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. స్టాక్ నిల్వలలో వ్యత్యాసాలపై రావులపాలెం మండల వ్యవసాయ అధికారి షాపు యజమానిపై 6ఎ క్రింద కేసు నమోదు చేశారు. దుకాణంల రూ.69,015 విలువ గల సుమారు 6.315 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేశారు. ఆ షాపుల నందు క్రిబ్కో యూరియా గరిష్ట అమ్మకపు ధర రూ.266.50 వుండగా రూ.300లకు విక్రయిస్తున్నారని గుర్తించిన లీగల్ మెట్రాలజి అధి కారులు కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో కార్యాలయ ఇన్‌స్పెక్టర్ సత్యకిషోర్, తహశీల్దార్ విజయకుమార్ పాల్గొన్నారు.

ఇద్దరు మద్యం విక్రేతల అరెస్ట్

ప్రజాశక్తి-సామర్లకోట

పట్టణంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. వారినుంచి 50 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు సామర్లకోట పోలీస్‌స్టేషన్ పరిధిలో స్థానిక మఠం సెంటర్ లోని ఎన్.నరసింహమూర్తి ఐరన్ షాపులోనూ, జి.సత్యనారాయణ నివాసంలోనూ మద్యం నిల్వ ఉంచి అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి వారిని అరెస్టు చేశారు. వారినుంచి మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి ఎక్సైజ్ కోర్టుకు తరలించారు. కేసును స్థానిక సిఐ కె.దుర్గా ప్రసాద్ దర్యాప్తు చేస్తున్నారు.

కుక్కల దాడిలో 8 మందికి గాయాలు

ప్రజాశక్తి-సామర్లకోట

స్థానిక 26వ వార్డు అయోధ్యరామపురంలో కుక్కల దాడిలో ఎనిమిది మంది గాయపడ్డారు. వార్డులోని పెనుపోతుల తారాపాలిన్స్ దుకాణానికి వెళ్లే రోడ్లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఆ దారిలో వెళ్లే వారిపై దాడి చేసిగాయపరుస్తున్నాయి. పలువురు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గత మూడు రోజుల్లో 8 మందిపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయన్నారు. ఆసుపత్రుల చుట్టూ ఇంజక్షన్ల కోసం తిరుగుతున్నారని బాధితులు వాపోయారు. మున్సిపల్ అధికారులు కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని వార్డు నాయకులు నక్కా జానకి రామయ్య తదితరులు కోరారు.

జి వేమవరంలో ఫిల్టర్ బెడ్స్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

జి.వేమవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న తాగునీటి ప్రాజెక్టు వద్ద ఒఎన్‌జిసి ద్వారా రూ. 2.26 కోట్ల సిఎస్‌ఆర్ నిధులతో ర్యాపిడ్ శాండ్ ఫిల్టర్ బెడ్స్ నిర్మాణ కోసం శుక్రవారం ముమ్మిడివరం ఎమ్‌ఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్ పి టి సి సభ్యులు సమక్షంలో ఈ కార్యక్రమంనిర్వహించారు. ఎమ్‌ఎల్‌ఎ పొన్నాడ సతీష్ కుమార్ మాట్లాడుతూ తొమ్మిది గ్రామ పంచాయతీ పరిధిలోని ఉన్న 40వేలు జనాభాకు అదనంగా పదకొండు వాటర్ ట్యాంక్ లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆర్ఎస్ఎఫ్ నిర్మాణ పనులు ఆరు నెలలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కోరామన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పిన్నమరాజు సత్యనారాయణరాజు, విత్తనాల శ్రీనువాసరావు, దొమ్మేటి దుర్గాప్రసాద్ తదితరులుపాల్గొన్నారు.

'రావిపూడి' సంతాప సభ

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఐ.పోలవరంలో ప్రజ్ఞాసాహితి ఆధ్వర్యంలో శుక్రవారం ఐ పోలవరం శాఖా గ్రంథాలయం వద్ద హేతువాది మాస పత్రిక ఎడిటర్, మానవవాద ఉద్యమ రూపకర్త రావిపూడి వెంకటాద్రి సంతాప సభ శుక్రవారం నిర్వహిం చారు. ఈ నెల 21న రావిపూడి వెంకటాద్రి మరణి ంచారు. ఆయన చిత్రపటానికి పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లుల్పంచారు. ప్రజ్ఞాసతి వ్యవస్థాపకుడు డాక్టర్ పుల్లేపు వెంకటేశ్వరరావు మాట్లా డారు. కార్యక్రమంలో సిహెచ్. విద్యాసాగర్, పులపకూర శ్రీరామ్, ఎఎస్ఎన్.మూర్తి, కె.మహేష్, కె.శ్రీనివాస్, పి.పాపారావు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనానికి భూమి పూజ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రూ.5 లక్షలతో ఒదురు గ్రామంలో నిర్మించే బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ నూతన భవనానికి మండల అధ్యక్షులు అంబటి భవాని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దళితుల కోసం అహర్నిశలు పని చేసిన గొప్ప నాయకుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. అటువంటి నాయకుని స్మరించు కావడం గొప్ప విషయం అని అన్నారు. దీనికి మంత్రి వేణు నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బుంగ రాజు, ఎంపిటిసి సభ్యురాలు పరమటి జ్ఞాన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సినీనటి జమున మృతికి సంతాపం

ప్రజాశక్తి - కడియం

సినీనటి, మాజీ ఎంపీ జమున మృతి పట్ల ఇండియన్ నర్సరీ మెన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పల్ల సుబ్రహ్మణ్యం సంతాపం వ్యక్తం చేశారు. ఆమెతో తమ నర్సరీకి ఎంతో అనుబంధం ఉండేదని, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్‌రావు నాయకత్వంలో తమ తండ్రి దివంగత పల్ల వెంకన్న కడియం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేసిన సందర్భాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. జమునతో రాజకీయ అనుబంధంతో పాటు ఆత్మీయ నేపథ్యం ఉందని సుబ్రహ్మణ్యం తెలిపారు. జమున మృతిపట్ల సుబ్రహ్మణ్యంతో పాటు పల్ల వెంకన్న ఛారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు పల్ల సత్యనారాయణ మూర్తి, గణపతి విచారం వ్యక్తం చేశారు.

లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - కోరుకొండ

స్థానిక అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద శుక్రవారం టిడిపి బిసి నాయకుడు బర్ల బాబూరావు ఆధ్వర్యంలో నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బర్ల మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు భద్రతాపరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆటో కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు.



సత్యసాగర్‌కు సాయం అందజేస్తున్న అంబేద్కర్‌యూత్

అంబేద్కర్ యూత్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కొత్తపేట

మండల పరిధిలోని కొత్తపేట శివారు గోగివారి పేటకు చెందిన అంబేద్కర్ యూత్ సభ్యులు సంక్రాంతి సంబరాల్లో ప్రమాదవశాత్తు గాయపడ్డ చికిత్స పొంది ఇంటి వద్ద ఉన్న సత్యసాగర్ కు రూ.20 వేల ఆర్థిక సాయం శుక్రవారం అందజేశారు. త్వరలోనే సత్యసాగర్ కోలుకోవాలని వారు కోరారు.



రక్తదానం చేస్తున్న విద్యార్థి

కళాశాల్లో రక్తదానం శిబిరం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం పట్టణం స్థానిక శ్రీవెంకటేశ్వరా డిగ్రీ కళాశాల్లో రక్తదానం శిబిరం ఏర్పాటుచేవారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు కలిసి అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి శుక్రవారం రక్తదానం చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి కోసం విద్యార్థులు, అధ్యాపకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. కార్యక్రమంలో సెక్రటరీ, కరస్పాండెంట్ కె.నరసింహరావు, ప్రిన్సిపల్ కె.మనోహర్, ఆంధ్రా సేవారత్న కరాటం ప్రవీణ్, కరాటం సత్యశ్రీ, కె.శ్రావణ్ దిలీప్, యాలంగి వరప్రసాద్, బి.శ్రీనివాస్, గుర్రం దర్మరాజు, గుర్రం మహేష్, సంసోన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల మార్పు

ప్రజాశక్తి - తాళ్లపూడి

ప్రక్కిలంక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్తవి వేస్తున్నామని ఎలక్ట్రికల్ ఎఇ సిహెచ్.వెంకట్రావు తెలిపారు. మండల పరిధిలో ఎల్‌టి స్తంభాలు సుమారు 80 వరకు 11 కెవి పరిధిలో 40 స్తంభాలు ప్రమాద భరితంగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఉన్నతాధికారుల అనుమతితో వీటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

మంచి నీటి ఎద్దడి లేకుండా చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా చమురు సంస్థలు అమలాపురం డివిజన్ లో మంచి నీటి ఏద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రి విశ్వరూప్ అన్నారు. చమురు సంస్థల ప్రతినిధులు తాగు నీరు కోసం రూ.5 కోట్లు కేటాయింపునకు సూత్రాప్రాయంగా అంగీకరించారు. అమలాపురం ఆర్‌డిఒ సంత రాయుడు అధ్యక్షునిగా జరిగిన సమావేశంలో అమలాపురం ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ యానాం ఇతర గ్రామాల్లో 2.16 కోట్లతో నిధులు విడుదల చేయడం సంతోషమని అన్నారు.

'తప్పుడు ప్రచారాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారు'

ప్రజాశక్తి- బిక్కవోలు

'మీ చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం తప్పుడు ప్రచారాలతో ప్రజలను ఎన్నాళ్లు మోసం చేస్తారు' అని మాజీ ఎంఎల్‌ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అనపర్తి ఎంఎల్‌ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డిని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన నివాశంలో విలేకర్లతో మాట్లాడారు. ఇళ్ల పట్టాలు ఇవ్వకూడదంటూ రామకృష్ణారెడ్డి కోర్టుకి వెళ్లాడనే తప్పుడు ప్రచారం ఇంకెంతకాలం చేసాన్నారు. కాపవరం భూముల్లో మీరు చేసిన అవినీతిని అరికట్టాలని మాత్రమే తాను కోర్టుకు వెళ్లాలని స్పష్టం చేశారు. అవినీతి జరిగిందని కోర్టు ధ్రువీకరించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆళ్లపట్టాలు ఆపాలంటూ కోర్టుకు వెళ్లినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా లేకపోతే మీరు ఎంఎల్‌ఎ పదవికి రాజీనామా చేస్తారా?అని సవాల్ విసిరారు.



బహుమతిని అందుకుంటున్న కార్టూనిస్ట్ శేఖర్

శేఖర్ కార్టూన్‌కి ప్రత్యేక జ్యూరీ బహుమతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

హాస్యపత్రిక హాస్యానందం సౌజన్యంతో నిర్వహించిన శ్రీమతి గుళ్లపల్లి అరుణకుమారి స్మారక రాష్ట్ర స్థాయి కార్టూన్ పోటీల్లో రాజమహేంద్రవరానికి చెందిన సీనియర్ కార్టూనిస్ట్ శేఖర్‌కు ప్రత్యేక జ్యూరీ బహుమతి లభించింది. అవార్డుతో పాటు నగదు, ప్రశంసా పత్రాన్ని విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో అందుకున్నట్టు శేఖర్ తెలిపారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ వై.వెంకటరవిప్రసాద్, హాస్యానందం పత్రిక సంపాదకులు పి.రాము, నిర్వాహకులు పద్మదాస్, అన్నం బాచి, కప్పగంతు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. బహుమతులు పొందిన కార్టూన్లతో ఏర్పాటు చేసిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.

పేదలకు అన్నదానం అభినందనీయం

ప్రజాశక్తి - గోపాలపురం

ప్రతి శుక్రవారం అన్నా క్యాంటీన్ ద్వారా పేదలకు ఉచితంగా భోజనం పెట్టడం అభినందనీయమని మాజీ ఎంఎల్‌ఎ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం చెక్ పోస్ట్ సెంటర్ వద్ద టిడిపి మాజీ మండల అధ్యక్షులు మేణి సుధాకర్ ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన భోజనాలను పేదలకు అందజేశారు. ఆయన మాట్లాడారు. టిడిపి హాయంలో రూ.5లకే అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు భోజనం అందించారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు దాతలు ముందుకు రావా లన్నారు. టిడిపి మండల మాజీ అధ్యక్షులు ఎం.సుధాకర్ ఆర్థిక సహకారంతో 300 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమఅన్నారు.

'చైతన్యనగర్‌లో గడప గడపకూ...'

ప్రజాశక్తి - కడియం

మండలంలోని మాధవరాయుడుపాలెం శివారు చైతన్య నగర్‌లో శుక్రవారం వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ ఇన్‌ఛార్జి సంగీత వెంకటేశ్వర్లు, రానా హరిశ్చంద్ర, శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర, వ్యవసాయ మండలి ఛైర్మన్ ఈలి గోపాలం, ఎంపిడిఒ రత్నకుమారి, కడియం మండల బూత్ ఇన్‌ఛార్జ్ తాడాల చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

నాగభవాని ఎంపిక పట్ల హర్షం

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలో ఊనగట్ల జిల్లా పరిషత్ హై స్కూల్‌కి చెందిన విద్యార్థులు గుడాల నాగభవాని జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. మదనపల్లి అన్నమయ్య జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-17 బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతగా నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని హెచ్ఎం టిఎస్.రామానుజం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని భవాని, పీడీ పి.లెనిన్‌బాబులను హెచ్ఎం, పిఎంసి చైర్మన్ మడిపల్లి శ్రీమన్నారాయణ, నందిగామ శ్రీనివాస రావు, సర్పంచ్ మట్టా వెంకట్రావు అభినందించారు.

వాలీబాల్ పోటీల్లో రంజిత్ ప్రతిభ

ప్రజాశక్తి -దేవరపల్లి

ఈనెల 23 నుంచి 25 వరకు కర్నూల్‌లో జరిగిన అండర్-17 ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో చిన్నాయగూడెం స్కూల్ విద్యార్థి అంబటి రంజిత్ ప్రతిభ కనబర్చాడు. జాతీయ స్థాయిలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రంజిత్‌ని హెచ్ఎం శ్రీనివాస్, సిబ్బంది, ఊరిపెద్దలు అభినందించారు. రంజిత్ 9వ తరగతి చదువుతున్నాడు. చదువులోనూ ఆటల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నాడని పీడీ ఆచంట వెంకటేశ్వరావు తెలిపారు. రంజిత్ నాన్న అంబటి శ్రీను వ్యవసాయ కూలీగా కుటుంబాన్ని పోషిస్తున్నారు.